15న ప్రజారక్షణ భేరికి తరలిరండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి -నగరి

ఈనెల 15వ తేదీన జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. గురువారం నగరి బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు ఈనెల 15వ తేదీన చిత్తూరు జిల్లా నుంచి భారీగా కదిలి రావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం భారీ స్థాయిలో ప్రజారక్షణ భేరి పేరుతో సభ నిర్వహిస్తున్నదని, ఈసభకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శ సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రజా ప్రణాళిక విడుదల చేస్తూ పేదలకు కరెంటు యూనిటీ ఒక్క రూపాయికే ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, గ్యాస్ 400 రూపాయలకు ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ 60 రూపాయలు తేవాలని, అన్ని రకాల పింఛన్లు ఐదువేలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగిరిలో వేలాదిమంది ఉన్న పవర్ లూం కార్మికులకు గతంలో అగ్రిమెంట్ ప్రకారం కూలి రేట్లు పెంచాలని, నగిరి సభలో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని, ఎన్నో సంవత్సరాలగా వారి కుటుంబాలు కష్టపడి పనిచేస్తున్న జీవితాలు మెరుగుపడిన పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవడానికి హంద్రీనీవా, గాలేరు - నగిరి ప్రాజెక్టు పూర్తి చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాలని, పాడి రైతులను దోపిడీ చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని వీటి సాధనకై జరిగే ఈ ప్రజారక్షణ భేరి కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం ప్రజాప్రణాళికను ఇంటింటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగిరి సిపిఎం కార్యదర్శి పెరుమాళ్, నాయకులు జగదీష్, షణ్ముగం, మురుగేష్, తిరుమల్, లక్ష్మాధిపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజల వద్దకే న్యాయవ్యవస్థ

డిఎల్ఎస్ఏ కార్యదర్శి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గతంలో న్యాయం కోసం ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగేవారని ఇప్పుడు న్యాయవ్యవస్థ ప్రజల వద్దకు వెళ్లి న్యాయసేవలు అందిస్తుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా జైల్, ఆర్టీసీ 1 డిపో, ప్రభుత్వ ఐటిఐలో నిర్వహించిన జాతీయ న్యాయసేవా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో న్యాయం కోసం ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగేవారని ఇప్పుడు న్యాయ వ్యవస్థే ప్రజల వద్దకు వెళ్లి వారికి న్యాయసేవలు అందిస్తుందని తెలిపారు. సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవా అధికార సంస్థ, హైకోర్టు ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 13 మండల న్యాయసేవా అధికార సంస్థ ద్వారా ప్రజలకు సత్వర సమన్యాయం ఉచితంగా అందించాలన్నదే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నేడు ఇక్కడ న్యాయసేవ దినోత్సవం జరుపుకోవడం, న్యాయవ్యవస్థ ఎంతో ప్రతిష్టంగా గ్రామగ్రామాలలోని ప్రజలతో మమేకమై ప్రజల కోసం ప్రజల సమస్యలను పరిష్కరించుటకు పటిష్టంగా పనిచేస్తున్నారు.

సభలో మాట్లాడుతున్న డిఎల్ఎస్ఏ కార్యదర్శి కరుణ కుమార్

నగరపాలక కార్యాలయంలో న్యాయ సేవలు, సదస్సుల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో చిన్నయ్య, కమిషనర్ జె అరుణ, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఏఎస్వో సౌందర్ రాజన్, సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు. అనంతరం సబ్‌లో నిర్వహించిన సమావేశంలో, ఆర్టీసీ 1 డిపోలో నిర్వహించిన సమావేశంలో జడ్జి మాట్లాడారు. అలాగే ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు న్యాయసేవల గురించి అవగాహన కల్పించారు. జైల్ పర్యవేక్షకులు యం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ కష్ణ మూర్తి, ఐటిఐ ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అఖండ శివనామ స్మరణకు అవకాశమివ్వండి

అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

టీటీడీ తరహాలో ముక్కంటి చెంత అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు స్థానిక జానపద, భజన బందాలకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు. జానపద వృత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం(తిరుపతి) ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ శివ సదన్ లో జానపద గురువులు, భజన బంద నాయకుల జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ శంకర స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సనాతన సమ ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద, భజన బంద కళాకారులు క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో 2 వేలకు పైగా జానపద, భజన బందాలున్నాయనీ, అయితే టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కళాకారులకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. పల్లెల్లో ప్రాచీన కళలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కంటి చెంత శివ పారాయణం చేసే జానపద, భజన బందాల కోసం టీటీడీ మహతి లాగా, శాశ్వత ధూర్జటి కళాక్షేత్రాన్ని నిర్మించాలని కోరారు. జానపద వత్తి కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి గెడి వేణు, సంక్రాంతి వెంకటయ్య, శ్రీనివాస్, భజన గురువులు మునస్వామి, జగదీశ్వరయ్య, సుధాకర్ స్వామి, సుబ్రమణ్యం, సురేష్, జై భారత్ ఆర్గనైజేషన్ నాయకులు మహేష్, లక్ష్మణ్, రజిని, కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.

నగరిలో మంత్రి రోజా చేసిన

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

తిట్లపురాణంలో వైసీపీ మంత్రులకు ఆస్కార్ అవార్డులు

భానుప్రకాష్ సెటైర్లు

ప్రజాశక్తి- నగరి: నగరి నియోజకవర్గంలో మంత్రి ఆర్కే రోజా చేసిన అభివృద్ధి శూన్యం అని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నగరి మున్సిపాలిటీ ఓం శక్తి గుడి ఆలయం నుంచి ర్యాలీగా జాతీయ రహదారిపై ఉన్న ఉయ్యాలకాల్వలో పారుతున్న రంగు నీరు లింగీసుగుంటలో రంగు నీరును ఈటీవీ ప్లాంటును సందర్శించారు. అనంతరం ఆయన నగరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజక వర్గంలో మంత్రి ఆర్కే రోజా చేసిన అభివద్ధి శూన్యంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికార వైసీపీ అవినీతి, అక్రమాల గిరించి మాట్లాడితే తిట్లపురాణంతో విరుచుకుపడే నైజం వైసీపీ మంత్రులదని సెటైర్లు వేశారు. బూతులు తిట్టడంలో మంత్రులు కొడాలి నాని, ఆర్‌కే రోజా, రాజ్యసభ విజయ సాయిరెడ్డిలకు ఆస్కార్ అవార్డ్ ఇవ్వాలన్నారు. నియోజక వర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు పరిష్కరించడంలో మంత్రి రోజా తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. చెరకు రైతులకు బిల్లులు కూడా ఇప్పించడంలో చొరవ తీసుకోలేదన్నారు. ఇసుక, మైనింగ్, మద్యం, భూములు స్వాహాచేయడంలో వైసీపీ నాయకులు సిద్ధహస్తులన్నారు. మరమగ్గ కార్మికులకు విద్యుత్ బిల్లులు రాయితీ కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇకనైనా వైసీపీ మంత్రులు అభివద్ధిపై దష్టి సారించాలని హితవు పలికారు. జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలకం ఈశ్వర్ ప్రసాద్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి పుష్పలత, రాష్ట్ర కమిటీ సభ్యులు వేళాయుధం, తదితరులు పాల్గొన్నారు.

నగరిలో పర్యటిస్తున్న బిజెపి నాయకులు

ఇదేం విడ్డూరం...

- పురంధరేశ్వరి మెప్పుకోసమే నగరికి క్యూకట్టిన బీజేపీ నాయకులు

- ప్రజలకోసమో, నేత కార్మికులపై ప్రేమతోనో కాదు

- నగరి డైయింగ్ అసోసియేషన్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

నగరి: నగరి పట్టణానికి విచ్చేసిన బీజేపీ జిల్లా నాయకులు మంత్రి రోజాకు సవాల్ విసురుతామంటూ వ్యవహరించిన తీరుపై నగరి డైయింగ్ అసోసియేషన్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నగరి పట్టణంలో సమావేశమైన వారు మాట్లాడుతూ నగరి విచ్చేసిన జిల్లా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి భాను ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలకం ఈశ్వర్‌ప్రసాద్‌లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపైనా, మంత్రి రోజాపైనా, నగరి అభివద్ధిపైనా చేసిన విమర్శలపై వారు మండిపడ్డారు. నిర్వహణలో ఉన్న ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటును ప్రత్యక్షంగా చూసినా అభివద్ధి జరగలేదని బీజేపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలా ఉన్నా బాగాలేదని చెప్పేద్దాం అన్న ధోరణిలోనే వారు నగరికి విచ్చేసినట్లు స్పష్టమౌతోందన్నారు. మహానేత వైఎస్సార్ పాలనలో ప్లాంటును నిర్మిస్తే ఆపై వచ్చిన ప్రభుత్వాల పాలనలో నిర్వహణకు నోచుకోక పాడుబడిన విషయం బీజేపీ నాయకులకు తెలియదా? అని ప్రశ్నించారు. ఈ రోజు మాట్లాడిన నోళ్లు ఆరోజు ఏమైందని ప్రశ్నించారు. మంత్రి ఆర్కేరోజా చూపిన ప్రత్యేక చొరవతోనే ప్లాంటు నేడు నిర్వహణలో ఉందన్నారు. ప్లాంటుకున్న 2 కోట్ల విద్యుత్ బకాయిలను మున్సిపాలిటీ ద్వారా చెల్లించడం జరిగిందని ఆపైనే నగరి డైయింగ్ అసోసియేషన్ సభ్యులకు నిర్వహణను కేటాయించారన్నారు. బీజేపీ నాయకుల మాటల్లోనే స్పష్టత లేదని వాళ్లు చెప్పారు, వీళ్లు చెప్పారు అనడంలోనే వారు చేసిన పరిశీలన ఏపాటిదో అందరికీ అర్థమౌతోందన్నారు. నేతకార్మికులపై ప్రేమతోనో, ప్రజలపై ప్రేమతోనే వారు నగరికి రాలేదని మంత్రి రోజాపై అక్కసుతోను, పార్టీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి వద్ద మెప్పుపొందాలన్న నెపంతోనే రావడం జరిగిందన్నారు. ప్రజలకోసం వచ్చేవారైతే ఇన్నాళ్లు వారికి నగరి మార్గం కనిపించలేదా అని ప్రశ్నించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, అధ్యక్షులు ఏజీ మణిగండన్, ఉపాధ్యక్షులు పీఎస్ దేవరాజ్, ట్రెజరర్ టీజీబీ విశ్వనాథన్, వైఎస్సార్‌సీపీ నాయకులు పురుషోత్తం,బాబు, ఎంఆర్‌బాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైయింగ్ అసోసియేషన్ సభ్యులు, వైసిపి నేతలు

'రక్షణ' భటులు 'కరువు'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

రక్షకభటులు. 24X7 వీరు విధుల్లో ఉండాల్సిందే.. ఆకలి, నిద్ర టైం టు టైం ఉండదు.. ప్రోటోకాల్ డ్యూటీ అంటే ఇక చెప్పాల్సిన పనిలేదు.. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వెళ్లే వరకూ వెనకంటే ఉండాలి. ఇక ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో అయితే నిర్బంధాలు సరేసరి.. ప్రతిపక్ష నేతలు ఆందోళనలకు పిలుపునిచ్చిన వెంటనే పోలీసులు వెళ్లి వారి ఇళ్ల ముందు వాలిపోవాల్సిందే. ఆ పిలుపు పూర్తయ్యేంత వరకూ ఆ నాయకుడు గృహ నిర్బంధంలో ఉండేలా చూసుకోవాల్సిందే. ఆందోళనలు సక్సెస్ కాకుండా చూడాల్సిందే.

సమాజానికి రక్షణ, ప్రజలకు భద్రత, చట్టాన్ని కాపాడడం, నేరాలను రూపుమాపడం వీరి ప్రధాన విధి. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా ముందుండే వ్యక్తులు వీరు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు అందరికి మేమున్నామనే భరోసా ఇచ్చే బాధ్యులు. కానీ ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుపతి నగరంలో వీరి జాడ అంతంత మాత్రమే. మూడున్నర లక్షల మంది నగర వాసులకు కేవలం 450 మంది పోలీసులే దిక్కు. వీరిలోనూ సగానికిపైగా ప్రాటోకాల్ విధులకే పరిమితం అవుతుండడంతో అటు నేరాలను, ఇటు ట్రాఫిక్‌ను నియంత్రించడం పోలీసులకు కష్టతరంగా మారుతుంది. పైగా ఖాళీ పోస్టులు, అదనపు పోస్టులు భర్తీకి ఉన్నతాధికారులు పెద్దగా స్పందించకపోవడం గమనార్హం.

తిరుపతి పుణ్యక్షేత్రం ప్రపంచ ప్రసిద్దిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రం. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా నిత్యం వేలాది మంది యాత్రికులు నగరానికి వస్తుంటారు. ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న తిరుపతి ఇప్పుడు నగర పాలక సంస్థగా విస్తరించింది. ఇటు రేణిగుంట, తిరుచానూరు, అటు చంద్రగిరి వరకు నగర పరిధి పెరిగింది. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మూడున్నర లక్షల మంది జనాభా నివశిస్తున్నారు. వీరికి తోడు ప్రతి రోజూ లక్ష మంది యాత్రికులు బయట ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. అదనంగా తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలు, పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల నుంచి, సమీప జిల్లాల నుంచి వైద్యసేవల కోసం, విద్య, కోసం, వ్యాపారం కోసం, వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహించేందుకు, జిల్లా అధికార యంత్రాగాన్ని కలిసేందుకు సుమారు 50వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. అంటే ప్రతి రోజూ ఎంతలేదన్నా 5 లక్షల మందికిపైగా జనాభా తిరుపతిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత మంది జనాభాకు రక్షణ కల్పించడం, ఇంత పెద్ద నగరంలో ప్రతి మూల మూలన భద్రతను ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించడం, నిత్యం వచ్చే లక్షలాది వాహనాలను అదుపు చేసి, ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించడం కత్తిమీద సాములాంటిది. ఇంత పెద్ద నగరంలో నేరనియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు కేవలం 450 మంది లోపే పోలీసు సిబ్బంది (అధికారులతో కలిపి) ఉండడం గమనార్హం. అందులోనే తిరుపతి, తిరుమలకు వచ్చే ప్రముఖులకు ప్రొటోకాల్ విధుల నిమిత్తం సగానికిపైగా సిబ్బందిని కేటాయిండచంతో 150 నుంచి 200 మంది సిబ్బంది వరకు నగరం మొత్తం విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. తిరుపతిలో ఈస్టు పోలీసు స్టేషన్, అలిపిరి, వెస్టు పోలీసు స్టేషన్, ఎస్‌వియు క్యాంపస్, తిరుపతి రూరల్ (ఎంఆర్‌పల్లి) పోలీసు స్టేషన్‌తో పాటు ట్రాఫిక్, క్రైమ్ పోలీసు స్టేషన్‌లు ఉన్నాయి. తిరుపతి నగరంలో 50 డివిజన్లలో 3 లక్షలకు పైగా జనాభా నివశిస్తున్నారు. నగరంలో 7 విశ్వవిద్యాలయాలు, జిల్లాకలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయం, వందలాది డిగ్రీ, పిజి, ఇంటర్ కళాశాలలకు వేలాది ప్రయివేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయి. పదుల సంఖ్యలో ప్రముఖ ఆలయాలు, వీటన్నిటికి అరాకొర సిబ్బంది దిక్కు. వీరిలోనూ కొంత మంది సిబ్బంది వివిధ కేసుల దర్యాప్తు నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. అరాకొర సిబ్బందితో పెరుగుతున్న వాహనాల తాకిడిని తట్టుకుని ట్రాఫిక్‌ను నియంత్రించడం ఒక సవాలే. అదనపు సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులు దృష్టిపెట్టకపోవడంతో పోలీసు సిబ్బందికి అదనపు విధులు, పనిఒత్తిడి తప్పడం లేదు. ఇక నైనా జిల్లా అధికారులు స్పందించి పోలీసు సిబ్బందిని పెంచి, అదనపు పోస్టులను భర్తీ చేసి, నగర వాసులకు రక్షణ పెంచాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు.

1000 సెల్‌ఫోన్లు రికవరీ

రికవరీ చేసిన సెల్‌ఫోన్లు చూపుతున్న అడిషనల్ ఎస్పీ ఆడ్మిన్ సుధాకర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను చాట్‌బాట్ పోలీస్ యాప్ ద్వారా యజమానులకు అందజేసింది. దాదాపు రెండు కోట్లకు పైగా విలువ చేసే వెయ్యి సెల్‌ఫోన్లను పోలీస్‌శాఖ రికవరీ చేసిన్నట్లు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మీడియాతో మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో మొబైల్ వినియోగం ఎక్కువైందని, మొబైల్ ఫోన్ చోరీకి గురైతే ఎటువంటి కంప్లయింట్ లేకుండా పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఇంట్లో కూర్చొని చిత్తూరు పోలీసు వారి చాట్ బాట్ సేవల ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను మరల పొందవచ్చునని తెలిపారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా రెండు నెలల వ్యవధిలో మూడవసారి 300 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు చాట్ బాట్ బందం మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లు మన రాష్ట్రం లోనే కాకుండా ఇతర రాష్ట్రాలు అయిన జమ్మూ అండ్ కాశ్మీర్, రాజాస్థాన్, ఢిల్లీ, కేరళ, బీహార్, పంజాబ్, మన జిల్లా సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాల వాని మొబైల్ ఫోన్ల రికవరీ చేసి భాదితులకు అందజేసిన పోలీస్ సిబ్బంది పనితీరు హర్షనీయమని తెలిపారు. ఇంకా పెండింగ్ రికవరీలు ఉన్నాయని వాటిని కూడా అతిత్వరలో రికవరీ చేసి భాదితులకు అందచేస్తామని తెలియజేసారు. మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కషి చేస్తామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు



స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్న డిఐఒ డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆదేశాల మేరకు పిసిపి ఎన్‌డిటి నోడల్ అధికారి డాక్టర్ రవిరాజు చిత్తూరు నగర పరిధిలోని వివిధ స్కానింగ్ సెంటర్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. 'గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం' నగర పరిధిలోని వివిధ స్కానింగ్ సెంటర్లను, హాస్పిటల్, న్యూమెట్రో హాస్పిటల్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ గర్భవతులకు లింగ నిర్ధారణ తెలియపరచకూడదని, అలా తెలియజేసినట్లు రుజువైతే పిసిపిఎన్‌డిటి 1994ప్రకారం చట్టరీత్యా నేరమని, అటువంటి వారికి రూ.10వేలు జరిమనా, మూడు సంవత్సరాల జైలు శిక్ష సదరు డాక్టర్‌కి, అక్కడ పనిచేసిన నర్సుకి, గర్భవతికి, వారి వెంట వచ్చిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఓ జార్జ్ పాల్గొన్నారు.

నీరు వృధా... బతుకు వ్యథ..!

• ఊసేలేని 'ఆర్లపెంట వంక' ప్రాజెక్టు • వృధా అవుతున్న తలకోన వర్షపునీరు • ఉస్తికాయలపెంట రైతుల ఆవేదన

ప్రజాశక్తి - యర్రావారిపాలెం

తలకోన.. జిల్లాలోనే ఆహ్లాదకరమైన చల్లని ప్రాంతం.. ఎంతటి ఎండాకాలమైనా ఇక్కడి జలపాతం ప్రవహిస్తూనే ఉంటుంది. అదే వర్షాకాలమైతే చెప్పాల్సిన పనిలేదు. తలకోన అందం చూడతరం కాదు.. అయితే తలకోన దిగువ భాగంలోని ఉస్తికాయలపెంట గ్రామ పంచాయతీలో మాత్రం కరువు విలయతాండవం చేస్తుంది. ప్రకృతి కరుణించి వర్షం కురిసినా నీటిని నిల్వ ఉంచుకోలేక దశాబ్దాలుగా పంటల సాగుకు, తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. మెట్ట ప్రాంతం కావడం, చెరువులు, వంకలు, వాగులు పూడిపోవడంతో వర్షపు నీరు నిలిచే పరిస్థితి లేదు. చిన్నసన్న కారు రైతులు లక్షలు పెట్టి బోర్లు, విద్యుత్ కనెక్షన్లు తీసుకోడానికి ఆర్థిక స్థోమత లేక విలవిలలాడుతున్నారు. దీనికంతటికీ పరిష్కారంగా గ్రామ సమీపంలో ఆర్లపెంట వంకకు అనుసంధానం చేస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తే తమ ప్రాంతాన్ని కరువు నుంచి విముక్తి చేయవచ్చని ప్రజలు ప్రాధేయపడుతున్నారు.



బీడును తలపిస్తున్న తలకోన పరిసర భూములు

తలకోన వర్షపునీరు వృథా

వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో కురిసే వానంతా తలకోన నుంచి వంకలు, వాగులు ద్వారా ప్రవహిస్తూ దిగువకు వృధాగా పోతోంది. ఈ నీటిని నిల్వ ఉంచుకోడానికి ఆర్లపెంట వంకను ప్రాజెక్టుగా నిర్మించితే 28 చెరువులకు నీరు చేరుతుంది. ఫలితంగా 800 ఎకరాలు ఆయకట్టుతో పాటు బోర్లపై ఆధారపడుతున్న 2వేల ఎకరాలకు పంటలు పండించుకోడానికి అవకాశం ఉంది. ఉస్తికాయలపెంట ప్రాంతంలో 28 గ్రామాలలో 704 కుటుంబాలు ఉన్నాయి. 3వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. 677 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వీరికి సాగునీరు లేక కొంతమంది కూలీలుగానూ, మరికొంతమంది పట్టణాలకు పనుల కోసం వలస వెళుతున్నారు. గ్రామ ప్రాంతంలో వర్షపునీటిని నిల్వ ఉంచుకోడానికి సరైన ప్రాజెక్టులు, చెరువుల పూడికతీత పనులు చేస్తే నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది. తలకోన నీరు వృధా కాకుండా ఉండాలంటే చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్లపెంట వంక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రజాప్రతినిధులు గానీ, సంబంధిత అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోలేదని వారు వాపోతున్నారు.

గ్రీన్ అంబాసిడర్ల జీతాలు చెల్లించండి



సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దీపావళి పండుగ లోపు జీతాలు వేయకపోతే నవంబర్ 21, 22 తేదీల్లో డిపిఓ కార్యాలయం దగ్గర 36గంటలు నిరసన దీక్షలకు పూనుకుంటామని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కోదండయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు హెచ్చరించారు. జిల్లాలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు సుమారు 25 నెలల నుంచి 30 నెలలు జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. జీతాలు చెల్లించాలని కొంత కాలంగా కార్మికవర్గం పోరాటం చేస్తున్నప్పటికీ జిల్లా అధికారులు, ఎంపీడీవోల దష్టికి తీసుకువచ్చిన జీతాలు మాత్రం ఇంతవరకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 ఫైనాన్సులో కమిషనర్ లెటర్ ఇచ్చినప్పటికీ జిల్లా మండలసాయ అధికారులకు సర్క్యులర్ పంపించిన జీతాలు చెల్లించడానికి ఈ అధికారులకు మనసు రావడం లేదని ఆరోపించారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం ఆ సమస్య పైన అధికారులు స్పందించలేదని అన్నారు. జీతాలు చెల్లించకుంటే ఈనెల 21, 22 రెండు రోజులపాటు 36 గంటలు డిపిఓ కార్యాలయం దగ్గర నిరసన దీక్ష చేపడుతామని హెచ్చరించారు. అనంతరం డిపిఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ మురళికి వినతి పత్రం అందించారు. గ్రీన్ అంబాసిడర్ వర్కర్ సినీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.గోవిందస్వామి, జిల్లా అధ్యక్షులు విజయ కుమార్ కార్మికులు పాల్గొన్నారు.

మండలంలో మాజీమంత్రి పర్యటన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ నల్ల గంగమ్మ దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ మంత్రి అమర్నాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వాహకులు స్వాగతం తెలియజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మండలంలోని రామాపురం, జంబు గుండ్లపల్లి, కవ్వంపల్లి, దాసార్లపల్లి, కామినాయనిపల్లి, కొత్తఇండ్లు, గంగినాయనపల్లి గ్రామాలలో అమరనాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు చోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, శివకుమారి, జే.మణి, డి.సుబ్రహ్మణ్యం, కోదండ, సుబ్రమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన 'ద్రావిడ' విద్యార్థులు

ప్రజాశక్తి- గుడిపల్లి: తిరుపతి నగరంలోని ఎన్‌సిసి నగర్‌లో సిఏటిసి క్యాంపులో స్థానిక ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్‌సిసి విభాగం సిటిఓ డాక్టర్ శ్రీప్రియ ఆధ్వర్యంలో 16 మంది ఎన్‌సిసి క్యాడెట్లు పది రోజులు క్యాంపులో పాల్గొన్నారు. వీరు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు రిజిస్ట్రార్ ఆచార్య ఏకె. వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ క్యాంపులో ఫైరింగ్‌లో విద్యార్థిని నీరజ మెడల్ సాధించగా, మధుతేజకి గార్డ్ ఆఫ్ హానర్ లభించిందని, గిరి నాయక్ వాలీబాల్‌లో మెడల్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా క్యాంపులో పాల్గొన్న క్యాడెట్లు అందరూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ధ్రువీకరణ పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. గురువారం వర్సిటీకి విచ్చేసిన క్యాడెట్లను వైస్ ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకష్ణ, రెక్టార్ ఆచార్య అనురాధ, రిజిస్ట్రార్ అభినందించారు. వర్సిటీ ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో ఇలాంటి క్యాంపుల్లో పాల్గొనడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

వైభవంగా లక్ష కుంకుమార్చన

తిరుచానూరు : తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం లక్ష కుంకుమార్చన సేవ వైభవంగా జరిగింది. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఆలయంలోని శ్రీకష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు.

నేడు ధ్వజారోహణం

ఆలయంలో నవంబరు 10న శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ధ్వజస్థంభ తిరుమంజనం, అలంకారం, ఉదయం 9.10 నుండి 9.30 గంటల మధ్య ధనుర్ లగ్నంలో ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, పాంచరాత్ర ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, మణికంఠ స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ ప్రభుత్వ మైనారిటీ బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, కప్పులను గురువారం నవభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గురువారం ఫ్రెషర్స్ డేని ఎం.ఆర్.పల్లి హాస్టల్, తిరుపతిలో నిర్వహించారు.ఎండి రహమతుల్లా షరీఫ్ ప్రధాన కార్యదర్శి నవ భారత్ సేవా సమాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత రాజ్యాంగంలోని మైనారిటీల ప్రాథమిక హక్కులు, విధులపై సంక్షిప్తఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సిహెచ్ అనిల కుమారి పాల్గొన్నారు.

జనంలోకి 'జగన్' సైన్యం

ప్రారంభమైన 'వై ఏపీ నీడ్స్ జగన్'

ప్రజాశక్తి- నగరి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దాన్ని జనంలోకి తీసుకెళ్లి విజయవంతం చేసేలా 'జగన్' సైన్యం సిద్ధమైంది. ఇప్పటికే ఈ కార్యక్రమ విశిష్టతను పార్టీ నాయకులకు వివరిస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో చేపట్టే కార్యక్రమాల జాబితాను పార్టీ నాయకత్వం రూపొందించింది. ఈ మేరకు గురువారం మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం నార్త్ పరిధిలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి ఆధ్వర్యంలోను, మండలంలోని బుగ్గఅగ్రహారం గ్రామంలో మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోను 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు బీడీభాస్కర్, భూపాలన్, బాబు, పురుషోత్తం, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: పేదల బతుకులు మారాలంటే మళ్ళీ రాష్ట్రానికి జగన్ కావాలి అని డెప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలంలోని ముద్దికుప్పం పంచాయతీ సచివాలయ రైతుభరోసా విజిలెన్స్ హెల్త్‌క్లినిక్ భవనాలను ప్రారంభించి. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి డిస్ప్లే బోర్డును ప్రారంభించి వైఎస్ఆర్‌సిపి జండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారమే ఇప్పటివరకు 78లక్షల అక్కాచెల్లెళ్లకు 19 వేల కోట్లు పొదుపు సంఘాలకు రుణాలను సున్నా వడ్డీ నాలుగు దశలవారీగా అందజేశారని జగనన్న అధికారంలోకి రాగానే 0 వడ్డీ రుణాలను ఇప్పించి మహిళా సాధికార కోసం మళ్లీ జగన్ని రావాలని అన్నారు. దత్తపుత్రుడు తెలంగాణలో బిజెపితో జతకట్టి ఆంధ్రప్రదేశ్లో టిడిపిని జత కట్టడంలో తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు బంగాళాఖాతంలో కలిపి జగనన్నకు మరొకసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సరిత, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, మండల కన్వీనర్ మనీ, సర్పంచ్ గిరిబాబు, ఎంపీటీసీ సిద్దయ్య, తహశీల్దార్ బెన్నురాజు, ఎంపీడీవో కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌పురంలో డిప్యూటీ సిఎం

పెద్దపంజాణిలో ఎమ్మెల్యే వెంకటే గౌడ

పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హతే ప్రామాణికంగా మంజూరు చేస్తున్నామని, ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మా కీర్తి, మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడి బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్, సర్పంచ్ అఖిలా జాఫర్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: రాష్ట్రాభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని మండల పార్టీ కన్వీనర్ శేఖర్జు అన్నారు. గురువారం మండల పరిధిలోని సురేంద్రనగరంలో సర్పంచ్లు పెరిస్వామిరెడ్డి, తులసి, జేసీఎస్ కన్వీనర్ పురంధర్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అలాగే సురేంద్రనగరం గ్రామంలో సంక్షేమ పథకాల ద్వార పొందిన లబ్దిని డిస్ప్లేల బోర్డును ఆవిష్కరించారు. మాజీ ఏఎంసి చైర్మన్ క్రిష్ణయాదవు, పద్మనాభశెట్టి, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీటీసీ ధనశేర్ యాదవ్, వెంకటరత్నం పాల్గొన్నారు.

సదుం: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి? కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం సదుం- 1 సచివాలయంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రారంభించారు. గురువారం సదుం వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను పెద్దిరెడ్డి ఎగుర వేశారు. అనంతరం ఆయన వైసిపి నాయుకులకు, సచివాలయ కన్వీనీయర్లకు, గహసారథులకు, పంచాయతీ వార్డు మెంబెర్లకు, వాలంటీర్లుకు 2024లో జగనే సిఎం లక్ష్యంగా పనిచేయాలని సూచనలు చేశారు. ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు సదుం మండల పరిధిలోని సచివాలయాలు కేంద్రగా జగన్ సంక్షేమ కార్యక్రమాలను డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని నాయకులను ఆదేశించారు. జెడ్‌పిటిసి సోము శేఖర్‌రెడ్డి, ఎంపిపి యల్లప్ప, వైస్ ఎంపిపి ధనంజయ్ రెడ్డి, అమరావతి పుట్రాజ్, జేసిఎస్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, సదుం సర్పంచ్ ఉషా రాణి, ఉప సర్పంచ్ బాబూ రెడ్డి, కోఆప్షన్ మెంబెర్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండల పరిధిలోని కెనమాకుల పల్లె -1 సచివాలయంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న- సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డ్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సచివాలయ పరిధిలో చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలు, అందుకు ఖర్చు చేసిన నిధుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఎంపీడీవో హేమమాలిని, సర్పంచ్ ఏవి.జయరాం పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

బంగారుపాళ్యం: తిమ్మోజిపల్లి సచివాలయానికి రూ.25కోట్లలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని తిమ్మోజిపల్లి సచివాలయం పరిధిలోని గ్రామాలకు రూ.25,93,20,881లతో పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాయని తెలిపారు. లబ్ధిపొందని వారు గ్రామంలో ఎవరు ఉండకూడదని ఉద్దేశంతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని అన్నారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలనే దానికి ఇది నిదర్శనమని జగన్మోహన్ రెడ్డికి ఆదరించాలన్నారు. ఎంపీపీ అమరావతి జడ్పిటిసి సోమశేఖర్, వైస్‌ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు సర్దార్, మండల కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, సర్పంచులు రేఖ భారతి సుబ్రమణ్యం, ఎంఈఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు

పాలసముద్రం: దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం, సిఎం జగన్మోహన్ రెడ్డి అని మండల అధ్యక్షుడు తులసి యాదవ్ అన్నారు. సంక్షేమ పాలన కోసం ఆయనను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్లో జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. జడ్పిటిసి అన్బుగలన్, సర్పంచ్ నరసింహరాజు, ఎంపిటిసి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

19న మాల మహానాడు విజయోత్సవ మహాసభ

మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం

ప్రజాశక్తి- కుప్పం: మాలమహానాడు విజయోత్సవ మహాసభను విజయవంతం చేయాలంటూ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్జీవో హోంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి పాలకులు 59 ఉపకులాలను జనాభా ప్రాతిపదికన నాలుగు గ్రూపులుగా విభజించారని, మాదిగలు మాలల కన్నా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి విద్య ఉద్యోగ అవకాశాలు మాలలు దోచుకుంటున్నారని తప్పుడు ప్రచారం చేసి ఏబిసిడిలుగా విభజించారని అన్నారు. అయితే ఆ విధంగా గ్రూపు ఏలో 12 కులాలకు ఒక్క శాతం మాదిగలతో పాటు బి గ్రూపులో 17 ఇతర కులాలకు ఏడు శాతం మాలలతో పాటు సి గ్రూపులో 24 కులాలకు ఆరు శాతం డి గ్రూపులోని నాలుగు కులాలకు ఒక్క శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఈ వర్గీకరణకు తాము పూర్తిగా వ్యతిరేకమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆదేశాలకు అనుగుణంగా ప్రజలలోనికి ఉద్యమం తీసుకుపోవడానికి తాము నడుం కట్టామని ఈసందర్భంగా మాల మహానాడు విజయోత్సవ మహాసభను నిర్వహించడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు సిఎస్ఐజెసిఎం కమ్యూనిటీ హాల్ మదనపల్లిలో ఈ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు స్వచ్ఛందంగా దళితులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మాల మహానాడు చిత్తూరు జిల్లా అధ్యక్షులు కందస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్, జిల్లా కార్యదర్శులు కలైసెల్వం, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

జీతాలు లేక.. అయ్యోర్ల వెతలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: టీచర్లకు ప్రభుత్వం అందించే నెల నెల జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల 5వ తేదీ లోపు వారి బ్యాంక్ ఖాతాలలో జీతం సొమ్ము ఠంఛన్‌గా జమ అయ్యేది. ఇది గతంలో.. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నెల నెల ఈఎంఐ, రూమ్ అద్దెలు, కిరాణా సరుకులు అంగడి అప్పు, బ్యాంకు రుణాలు, స్కూల్ ఫీజులు ఇలా ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంతి ఉద్యోగుల పరిస్థితి కూడా అంతే. వివరాల్లోకి వెళితే వెదురుకుప్పం మండలంలో 25 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 9 ప్రాథమిక పాఠశాలు, ప్రాథమికోన్నత పాఠశాలలు 34, ప్రైమరీ 76 ఉన్నాయి. ఇందులో 106 పోస్టులు మండలానికి ప్రభుత్వ ఉద్యోగులు నియమితులైయ్యారు. 97 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరికి జీతాలు నెల నెల సక్రమంగా అందలేక ఇబ్బందులు పడుతున్నారని వారి వాదన. ఇకనైనా సంబంధిత శాఖ నెలనెలా జీతాలు అందే విధంగా చూడాలని విద్యార్థి ఉద్యోగిస్తులు కోరుతున్నారు.

కాస్త ఆలస్యంగా జమవుతున్నాయి

- దాము, ఎంఈవో-2



మొదటి వారం (లేక) రెండో వారం రావలసిన జీతాలు బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయి. బిల్లులు విద్యాశాఖకు సరైన సమయంలో పంపుతున్నాము మా నుంచి ఎలాంటి ఇబ్బందులు లేవు.

'అమరరాజా'కు 9 బంగారు అవార్డులు

ప్రజాశక్తి - రేణిగుంట అంతర్జాతీయ స్థాయిలో అమరారాజా సంస్థకు క్వాలిటీ సర్కిల్ విభాగంలో తొమ్మిది బంగారు అవార్డులు దక్కాయి. బీజింగ్ చైనాలో వర్చ్యువల్‌గా జరిగిన 48వ అంతర్జాతీయ స్థాయి క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ పోటీల్లో సంస్థ నుంచి పాల్గొన్న పది టీమ్‌లకు 9 బంగారు, ఒక వెండి అవార్డు లభించాయి. ఈ పోటీలలో అమరరాజా సంస్థతో పాటు 14 దేశాల నుంచి 857 టీమ్‌లు పాల్గొన్నాయని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ సి.నరసింహులునాయుడు తెలిపారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి: సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి సూచించారు. గురువారం కళాశాల సీఎస్ఏ విభాగం అసోసియేషన్ ఆఫ్ ఇంటలెక్చువల్ మైండ్ ఆధ్వర్యంలో టెక్నో బైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటుగా సాంకేతిక నిపుణతను విద్యార్థులు అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిఎస్ఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్.స్వాతి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అందుబాటులో ఉంచిన సదుపాయాలను విద్యార్థులు సమగ్రంగా వినియోగించుకుంటూ ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించారు.

ఆస్టర్ నారాయణాద్రిలో ఫెర్టిలిటీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన 9 ఫెర్టిలిటీ కేంద్రాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక రేణిగుంట రోడ్డు లోని ఆ ఆసుపత్రి మొదటి ఫ్లోర్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న, డాక్టర్ సుందర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి ప్రముఖ నగరంలో వైద్య రంగంలోని అన్ని విభాగాలను ఒకే చోట ఉంచి ఆస్టర్ నారాయణద్రి ఆసుపత్రి మల్టీస్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తుందన్నారు. సంతాన లేమితో బాధపడుతున్న దంపతుల కలలను తీర్చేందుకు, అత్యాధునిక వైద్య పరికరాలతో, విశేషానుభవం గల వైద్యులతో 9 పెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సంతానం లేమి సమస్య అన్నది స్త్రీ పురుషులు ఇద్దరిలో సమానంగా ఉంటుందన్నారు. దీనిపై అపోహలు పడకుండా, దంపతులు అవగాహన కలిగి వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే తప్పనిసరిగా ఫలితం ఉంటుందన్నారు. ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి కల్పిస్తున్న ఈ సేవలను సంతానలేమితో బాధపడుతున్న దంపతులు సద్వినియోగం చేసుకొని, జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ పార్థసారథి, సి ఓ ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

కాలువల్లో వ్యర్థాలు తొలగించండి ..

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

మురుగునీటి కాలవల్లో వ్యర్థాలను తొలగించాలని తగవారిపల్లి గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. గ్రామంలోని మురుగునీటి కాలవల్లో వ్యర్థాలు పేరుకుపోయి కంపు కొడుతున్నా పంచాయతీ అధికారులుగానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమల బెడద ఎక్కువైపోతున్నాయని, దోమ కాటు వలన ప్రతి ఇంట్లోనూ విష జర్వాలతో బాధపడేవారు అధికమై పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మురుగునీటి కాలవల్లోని వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణాలు సీజ్

ప్రజాశక్తి- గంగవరం: దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు అమ్ముకోవడానికి స్థలం కేటాయించామని వ్యాపారస్తులు ఆ స్థలంలోని తమ వ్యాపార కార్యకలాపాలు నడుపుకోవాలని తహశీల్దార్ అమర్నాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. కేటాయించిన స్థలంలో కాకుండా వారి ఇష్టానుసారంగా అమ్మకాలు జరిగితే దుకాణాన్ని సీజ్ చేసి అంగడి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

టీటీడీ ఈవోకు దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు గురువారం సాయంత్రం తిరుమలలోని బంగళాలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పెయింటింగ్స్‌ను, మట్టి బొమ్మలను ఈవోకు బహుమతిగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవోతో మాట్లాడుతూ పాఠశాలను సింఘానియా గ్రూపు దత్తత తీసుకుని విద్యపరంగా, మౌలిక సౌకర్యాలపరంగా చక్కగా అభివద్ధి చేసిందని అన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకున్నందుకు ఈవోకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, కో-ఆర్డినేటర్ శ్యాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్విమ్స్‌కు 5 వీల్‌చెయిర్స్ విరాళం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ కి ఎస్.బి.ఐ. బ్రాంచ్ తిరుపతి వారు రూ. 32,000 విలువ చేసే 5 వీల్ ఛైర్స్ విరాళంగా అందజేశారు. స్విమ్స్ డైరెక్టర్ ఛాంబర్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో వీల్ చైర్లు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ. డిప్యూటీ జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, తిరుపతి) ఆర్.వరదరాజన్ స్విమ్స్ వారు పేద ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలకుగానూ విరాళంగా అందజేశామన్నారు. స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్‌వికుమార్ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈవిఎంల మాక్ పోల్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి- రేణిగుంట: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మాక్ పోలింగ్ ప్రక్రియ పారదర్శక ఓటింగ్ ప్రక్రియ కొరకే అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయ సమీపంలో గల సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవిఎం గోడౌన్ లో ఈవిఎం ల మాక్ పోల్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఎల్సి ప్రక్రియ నిన్నటితో ముగిసిందని అన్నారు. నేడు మాక్ పోల్ ప్రక్రియ లో ఒక శాతం ఈవిఎం ల పనితీరు పరిశీలన ఉంటుందని, ఇందులో పోల్ చేసిన ఓట్లు సరిగా నమోదు అవుతున్నాయా లేదా అని తదితర వివరాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈవిఎం ల నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, టిడిపి ప్రతినిధి మనోహరాచారి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. వెంకట రమణ, డి.టిలు రూప్ చంద్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PALAMANER
CAMP AT KUPPAM
H.M.O.P. No. 114 OF 2023
(In the matter of Hindu ManagerAct, 1955)

Between :
Smt. N. Surya .... Petitioner
And
S. Vijayakanth .....Respondent

The petitioner has filed petition for the above matter. If you have got nay objection you may appear before this court at 10.30 a.m. on 20th November 2023 either in person or through an advocate and file objection. If you fail do so, the matter will be decided exparte.

A. Haritha., B.A., LL.B.,
Advocate, Palace Extention Road,
Kuppam- 517 425
Cell : 8106457331
Advocate for Petitioner.

జనరల్ న్యూస్

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జూనియర్ సీనియర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీ బహుమతులు అందచేస్తామని గ్రంథాలయ అధికారి ఎం.గజేంద్ర బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత తెలిపారు.

క్రీడా దుస్తులు వితరణ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు : మండలం వేపంజేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రూ.10వేలు విలువచేసే క్రీడా దుస్తులను డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్‌రెడ్డి గురువారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆయన క్రీడా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు అందజేసినట్లు తెలిపారు. వ్యాయామ టీచర్ జయ చంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందిస్తున్న దివాకర్ రెడ్డి

రాళ్ళబుదుగురులో చీరల పంపిణీ

ప్రజాశక్తి- శాంతిపురం: మండల పరిధిలోని రాళ్ళబుదుగురులో దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్ సతీమణి దుర్గ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలోని మహిళలకు పసుపు కుంకుమ, చీరను అందించారు. రాబోవు ఎన్నికలలో తన భర్త భరత్‌ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. జడ్పిటిసి శ్రీనివాసులు, సర్పంచ్ లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు నిసార్, ఎంపిటిసి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం

మండలంలోని కటికపల్లి బీసీ కాలనీలో మండలం టిడిపి అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ బాబు నాయుడు , యూనిట్ ఇంచార్జ్ కే. యం రవి అధ్యక్షతన భవిష్యత్తు గ్యారంటీ- బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కటికపల్లి బూత్ కన్వీనర్ ధనుంజయ నాయుడు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు హైదర్, మాజీ సర్పంచ్ దీప, వరదరాజుల యాదవ్, అపోజి పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS :: CHITTOOR
ARC No.15/2023

Between: M/s Dhanalakhsmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Chittoor Rep. by its Manager / Foreman ... Disputant
Vs.
P.Hari Babu & Others ... Opponents

Opponent No.1: P.Hari Babu S/o. P.Krishnama Naidu, Residing at D.No.15-15, L.B.Puram, Nariga palle Post, Chittoor District - 517002
Opponent No.3: N.Venkatesulu Reddy, S/o. N. Ramaswamy Reddy, Residing at ChennareddyP-alli(V), Vepaneri(P), Gangadhara Nellore(M), Chittoor- 517125
Opponent No.4: V.Vanajakshi W/o. Krishnama Naidu, Residing at D.No.22-160, Mallikarjuna Colony, Kattamanchi, Chittoor - 517001

Please take notice that the above suit is posted to 06.12.2023 for your appearance before the above said Honourable Deputy Registrar of Chits Chittoor at 10.30 am either in person or through an advocate and raise your objections if any failing which the case will be decided in your absence as exparte
Hearing Date: 06.12.2023

C.Suresh Reddy, B.A., B.L.,
Advocate, Chittoor